



శ్రీకాళహస్తిలో శిబిరం వద్ద కేకు కట్‌చేస్తూ...

న్యూ ఇయర్ సంబరాలు..!

జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సర సంబరాలు మిన్నంటాయి.. వాట్సాప్‌ల్లోనూ, ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు చెప్పుకోవడమే గాకుండా సోమవారం ఉదయం నుంచి రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు ప్రోటోకాల్ ప్రకారం అధినేతలను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్‌లు కట్‌చేసి పంచుకున్నారు. ఆది, సోమవారం వరుసగా సెలవు దినాలు రావడంతో యువత పెద్దఎత్తున సంబరాల్లో పాల్గొంది. స్నేహితులతో కలిసి హోటళ్లలో పార్టీలు చేసుకుంటూ గడిపారు. సిఎం జగన్మోహన్‌రెడ్డిని టిటిడి వేదాశీర్వచనంతో దీవించింది. మంత్రి పెద్దిరెడ్డి దీవెనల కోసం పోటీపడ్డారు. అలానే టిటిడి ఛైర్మన్ ఇంట సంబరాల వాతావరణం కనిపించింది. తిరుమల భక్తులతో రద్దీనెలకొంది. కొత్త సంవత్సరం రోజు శ్రీవారిని దర్శించుకుంటే అంతా శుభమే కలుగుతుందన్న నమ్మకంతో ఎక్కువమంది దర్శనానికి విచ్చేశారు. అలాగే మండలాల్లోనూ దేవాలయాలు కిక్కిరిసాయి.

ప్రతి ఇంటా ఆనందం విలసిల్లాలి : కలెక్టర్



ప్రజాశక్తి - తిరుపతి టౌన్ కలెక్టర్ బంగ్లాలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 2024 నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి, డి ఆర్ ఓ పెంచల కిషోర్, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ బంగ్లా లో కేక్ కట్ చేశారు. జెసి శుభం బన్సల్, ఎస్పీ పరమేశ్వర రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత కలెక్టర్‌ను కలిసి పుష్ప గుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ అధికారులు ఇనుమడించిన ఉత్సాహంతో జిల్లాను అభివద్ధి పథంలో నడిపించుట లో భాగస్వాములు కావాలని తెలిపారు. ఆర్డీవోలు నిషాంత్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, చంద్రముని, ఎస్డిసి లు కోదండ రామిరెడ్డి, శ్రీనివాస రావు, భాస్కర్ నాయుడు, సిపిఓ ప్రేమ్ చంద్ర, పిడి డ్వామా శ్రీనివాస రావు, డి ఆర్డి ఏ పిడి జ్యోతి, డీపీఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, సమాచార శాఖ డిఐపిఆర్ఓ బాల కొండయ్య, ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ అధికారులు చెన్నయ్య, భాస్కర్ రెడ్డి, సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు , శ్రీసిటీ రామ చంద్ర రెడ్డి, డి ఈ ఓ శేఖర్, జిల్లా గహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రికి టీటీడీ వేదాశీర్వచనం

ప్రజాశక్తి -తిరుమల
నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి టీటీడీ వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో టీటీడీ జెఈవో వీరబ్రహ్మం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రిని శేష వస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలు, టీటీడీ డైరీ, క్యాలెండర్‌ను జెఈవో అందించారు.



తలకోనలో పెద్దిరెడ్డి, చెవిరెడ్డి సందడి

ప్రజాశక్తి - యర్రావారిపాలెం
నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయ దర్శనార్థం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,ఎంపీ మిధున్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం తలకోనకు విచ్చేశారు. స్థానిక వైసీపీ నాయకులు హ్యాపీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తలకోన చైర్మన్ భూమి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి అధికారులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి వేద పండితులచే ఆశీర్వాదాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో జయకుమార్, వైసీపీ నాయకులు ఎం ఆర్ సి రెడ్డి, రాయవరం నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

– శ్రీకాళహస్తిలో న్యూ ఇయర్ సందర్భంగా రాజకీయ సందడి నెలకొంది. ఎంఎల్ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డికి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డికి ఆయా పార్టీల కార్యకర్తలు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంఎల్ఎ కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్‌చేసి అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

కాలమాన పట్టిక ఆవిష్కరణ

తిరుపతి(మంగళం): అఖిల భారతీయ భవన నిర్మాణ కార్మికుల సంఘం 2024 కాలమాన పట్టికను సోమవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యాలయం వద్ద సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పాల ముంతల సుబ్రహ్మణ్యం యాదవ్ ఆవిష్కరించారు. సంఘం ఉపాధ్యక్షులు రెడ్డెప్ప, ప్రధాన కార్యదర్శి గోపి పాల్గొన్నారు.

అనాధలు, వికలాంగులతో ఎస్పీ

తిరుపతి సిటీ : నూతన సంవత్సరం సందర్భంగా తిరుపతి నగరంలోని మదర్ థెరిస్సా అనాధ ఆశ్రమమును జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి సోమవారం సతీ సమేతంగా సందర్శించి, అక్కడే నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు.. ఆశ్రమంలోని అనాధ, దివ్యాంగులను ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ, కరచాలనం చేస్తూ పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, విమల కుమారి, డీఎస్పీలు సురేంద్ర రెడ్డి, భవ్య కిషోర్, సిఐ అబ్బన్న పాల్గొన్నారు.



ప్రజలందరికీ శుభాలు కలగాలి : వెలగపల్లి

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న ఎమ్మెల్యే వరప్రసాద్ క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే వరప్రసాద్ స్వయంగా నాయకులకు, కార్యకర్తలకు అల్పాహారాన్ని వడ్డించారు. అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, ఎంపిపి గురవయ్య, సునీల్ రెడ్డి చిల్లకూరు జడ్పీటీసీ మన్యం శ్రీనివాసులు పాల్గొన్నరు.

శ్రీవారిసేవలో ప్రముఖులు

తిరుమల : శ్రీవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల నుంచీ తరలివచ్చారు. శ్రీవారి ఆలయ పరిసరాల్లో కోలాహలం నెలకొంది. శ్రీవారిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దంపతులు, తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినీ నటుడు సుమన్ వేర్వేరుగా దర్శించుకున్నారు. వారికి రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీవారి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు గవర్నర్ తమిళిసై తెలిపారు.

మంత్రికి ఘన స్వాగతం

తిరుపతి సిటీ : నూతన సంవత్సరం సందర్భంగా తిరుపతి విచ్చేసిన సాంఘిక శాఖ మంత్రి మెరుగు నాగార్జునకి ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ ఆధ్వర్యంలో వివిధ దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని బహుకరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మెరుగు నాగార్జున మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ విజయవాడలో 120 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఆవిష్కరించనున్నామని తెలిపారు. ప్రవీణ్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్ర సినిమాని అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ లో ప్రదర్శించడానికి ప్రభుత్వం నుంచి అనుమతి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి చంగల్ రాయలు ,ఏ గోవింద్, ఎం ధనుంజయులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుపతి సిటీ : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) లో పారా మెడికల్, నాన్ పారామెడికల్ శ్రీ లక్ష్మి శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఆర్.ఎం.ఓ. డాక్టర్ కోటిరెడ్డి, న్యూరో సర్జరీ విభాగం సీనియర్ డాక్టర బి.సి.ఎం. ప్రసాద్ పాల్గొన్నారు.

– గూడూరులో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

– పుత్తూరు టౌన్ ఎన్జీవో కాలనీలోని చర్చిలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. దాత కేటి ప్రసాద్‌రెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ చేశారు. పాస్టర్ సెల్వం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, కె.విజయ్‌కుమార్, ఐజాక్, జోజి ప్రియకుమార్ పాల్గొన్నారు.

– తొట్టంబేడు మండల వైసిపి సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు సోమవారం మంత్రి పెద్దిరెడ్డిని కలిసి శ్రీకాళహస్తి స్వామి అమ్మవార్ల ప్రసాదాలను అందజేశారు. టిడిపి సీనియర్ నాయకులు ఎస్‌సివి నాయుడుకు, ఆయన తనయుడు దిలీప్‌కు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి ఖాయం: చింతామోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)



కాంగ్రెస్ పార్టీ 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తప్పక అధికారంలోకి వస్తుందని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా కుమారుడు భరత్, కుమార్తె నీనాతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చింతా మోహన్ తెలిపారు.

శిబిరాల్లోనే అంగన్‌వాడీలు



తిరుపతిలో అంగన్‌వాడీల పొర్లుదండాలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నూతన సంవత్సరం రోజున అంగన్‌వాడీలు శిబిరాల్లోనే కుటుంబాలకు దూరంగా సమ్మెలో కొనసాగారు. 2023, డిసెంబర్ 12న ప్రారంభించిన నిరవధిక సమ్మె, 2024, జనవరి ఒకన న్యూ ఇయర్ రోజూ కొనసాగింది. అయినా జగన్మోహన్‌రెడ్డికి తమ పట్ల కనికరం లేదని వాపోయారు. కుటుంబాల్లో వేడుక చేసుకోవాల్సిన అంగన్‌వాడీలు, శిబిరాల్లో కేక్ కట్ చేసి సిఎం జగన్మోహన్‌రెడ్డి కనికరం చూపాలని వేడుకున్నారు. కొత్త సంవత్సరంలో సిఎం జగన్మోహన్‌రెడ్డితో తేల్చుకుంటామని, లేదంటే సిఎంనే మార్చేస్తామని హెచ్చరిస్తున్నారు.

– తిరుపతిలో సాష్టాంగ నమస్కారం చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. సోమవారానికి అంగన్‌వాడీల సమ్మె 21వ రోజుకు చేరుకుంది. వెంకటేశ్వర స్వామి జగన్మోహన్‌రెడ్డి మనస్సు భార్చాలని, తమ జీతభత్యాల సమస్య పరిష్కరించాలని నినాదాలు చేశారు. హాకర్స్ యూనియన్‌నగర ప్రధాన కార్యదర్శి పి.బుజ్జి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి తంజావూరు మురళి మద్దతు ప్రకటించారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్, అంగన్వాడీలు సుజిత, గోమతి, ఎల్లమ్మ, అరుణ, గీత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

–శ్రీకాళహస్తిలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో న్యూ ఇయర్ సందర్భంగా కేక్ కట్ చేశారు. కొత్త ఏడాదిలో అయినా జగన్ బుద్ధి మారి తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. నాయకులు అంగేరి పుల్లయ్య, రేవతి, పుష్ప, సౌజన్యం, రాజా, సక్కుభాయమ్మ, స్వర్ణ పాల్గొన్నారు.

– రేణిగుంటలో సమ్మె శిబిరంలో న్యూ ఇయర్ వేడుక జరుపుకున్నారు. 'లేచింది మహిళా లోకం' పాటకు స్టెప్పులతో దుమ్ములేపారు. న్యూ ఇయర్ రోజు ఉపవాసం చేస్తూ రిలే దీక్షను కొనసాగించారు. మధ్యాహ్నం కేక్ కట్ చేశారు. ధనమ్మ, భాగ్యలక్ష్మి, ప్రభావతి, పాండురంగమ్మ, అంబిక, విజయ, ధరణి, రేఖ, ఉష, రాధమ్మ, భారతి, సిఐటియు నాయకులు హరినాథ్ పాల్గొన్నారు.

– గూడూరు టౌన్‌లో సిఐటియు నాయకులు ఎస్.సురేష్, అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఎ.ఇంద్రావతి ఆధ్వర్యంలో సమ్మె కొనసాగింది.

– నాయుడుపేటలో కొత్త సంవత్సరం రోజున ఇంట్లో లేకపోయాం అని బాధతో మౌనంగా శిబిరంలో కూర్చుని నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు శివకవి ముకుంద, అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యదర్శి ఎన్.శ్యామలమ్మ, నాగమణి, పెంచలమ్మ, పాల్గొన్నారు. వెంకటగిరిలోనూ సమ్మె కొనసాగింది.

మున్సిపల్ కార్మికులకు బెదిరింపులు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట



నాయుడుపేటలో...

మున్సిపల్ ఎంప్లాయిస్, కార్మికులు సమ్మెలో పట్టుదలగా ఉండడంతో కౌన్సిలర్లు బెదిరింపులు ప్రారంభించారు. వార్డుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి అనారోగ్య వాతావరణం నెలకొందని, స్వచ్ఛాంధ్ర సర్వీసు కింద ప్రత్యామ్నాయ చర్యలు చేపడతామని కార్మికులను హెచ్చరించారు. ఒక్కో కుటుంబం నుంచే ఇద్దరు ముగ్గురు కార్మికులుగా పనిచేస్తున్నారని, సమ్మె అయిన తరువాత వారి అంతు తేలుస్తామని మండిపడ్డారు. ప్రత్యామ్నాయ కార్మికులతో పని చేయించుకుంటామని చెప్పారు. దీంతో సిఐటియు నాయకులు కె.లక్ష్మయ్య మాట్లాడుతూ ఒక్కో కుటుంబంలో ఇద్దరు ముగ్గురు ఉన్నారని, ఇపుడు మాట్లాడటం ఏంటని, పనుల్లో చేర్చుకునేటపుడు లేని అభ్యంతరం ఇపుడు ఎందుకన్నారు. ఒకే కుటుంబంలో ఒకరికి మించి పని చేయకూడదని రాజ్యాంగంలో ఎక్కడ ఉందో తెలియజేయాలన్నారు. చౌకబారు విజ్ఞానంతో కార్మికులను రెచ్చగొట్టరాదని, రోజుకు 1500 ఇచ్చిపోటీ కార్మికులను రంగంలోకి దింపి మభ్యపెట్టి గొడవలకు పురికొల్పవద్దన్నారు. వచ్చే పరిణామాలకు మున్సిపల్ కౌన్సిలర్లు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. పరిపాలకులుగా కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది పోయి, న్యాయమైన కోర్కెలను పరిష్కరించకుండా వేధింపులకు పాల్పడటం ఏంటని ప్రశ్నించారు. అధికారులు సమ్మెకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

– గూడూరు టౌన్‌లో సమ్మె ఏడో రోజు యూనియన్ రాష్ట్ర నాయకులు గోపీనాథ్ మాట్లాడుతూ కరోనా కాలంలో 'ఫ్రంట్‌లైన్ వారియర్స్' అని అభినందించారని, ఇపుడు నిరవధిక సమ్మె చేస్తుంటే పట్టించుకోకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. సిఐటియు నాయకులు బివి రమణయ్య, ఎం.సంపూర్ణమ్మ, రాఘవయ్య పాల్గొన్నారు.

– నాయుడుపేటలో మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ మందిరం వరకూ ర్యాలీగా వచ్చి గాంధీ మహాత్మునికి వినతిపత్రం సమర్పించారు. సిఐటియు నాయకులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి నాయుడుపేట మున్సిపల్ అధికారులు పోటీ కార్మికులను విధుల్లోకి దించి చెత్తను తొలగించే క్రమంలో కార్మికులపై దాడులు చేయడం తగదన్నారు. నాయుడుపేట మున్సిపల్ వైస్‌ఛైర్మన్ జలదంకి కృష్ణారెడ్డి కార్మికులను తొలగిస్తామని చెప్పడం తగదన్నారు. ఒక కార్మికుని తొలగించినా పరిణామాలు వేరేగా ఉంటాయన్నారు. మున్సిపాలిటీలో కాంట్రాక్టర్లు లక్షల రూపాయలు దోచుకుని తింటుంటే కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు.

డీఐజీతో టాస్క్‌ఫోర్సు ఎస్పీ సమావేశం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)
టాస్క్ ఫోర్స్ నూతన ఎస్పీగా భాధ్యతలు చేపట్టిన పి.శ్రీనివాస్ సోమవారం కర్నూలు రేంజి డీఐజీ, టాస్క్ ఫోర్స్ ఇంచార్జీ సెంథిల్ కుమార్ తో సమావేశమయ్యారు. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందించారు. టాస్క్ ఫోర్సు ఆపరేషన్ల గురించి స్టడీ చేశానని, ఆపరేషన్లను మరింత పటిష్ఠం చేసేందుకు కషి చేస్తానని ఎస్పి తెలిపారు. అనంతరం టాస్క్ ఫోర్స్ ఆపరేషన్ లపై ఎస్పీకి డీఐజీ పలు సూచనలు చేశారు. శేషాచలం అడవుల్లోకి స్మగ్లర్లు వెళ్లే సమయంలోనే కట్టడి చేయడానికి, ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాలని సూచించారు.

జెసిఐ ఉపాధ్యక్షునిగా హర్షవర్ధన్ రెడ్డి



ప్రజాశక్తి -తిరుపతి సిటీ
తిరుపతికి చెందిన ఎన్ బి హర్షవర్ధన్ రెడ్డి జూనియర్ ఛాంబర్ ఇంటర్ నేషనల్ (జెసిఐ) ఇండియా జాతీయ ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. బెంగుళూరు హిల్టన్ హెూటల్లో జరిగిన జాతీయ సదస్సు సందర్భంగా ఆయన ఎన్నికలు ప్రకటించారు. జెసిఐ జాతీయ కమిటీ రేకేష్ శర్మ (కేరళ)ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా హర్షవర్ధన్ తో పాటు కార్తికేయ మధ్యస్థ (కర్ణాటక), గుడిత్ సింగ్ సహ్నే (ఉత్తర ప్రదేశ్), రమేష్ దాడిగల (తెలంగాణ) ఇషాన్ అగర్వాల్ (గుజరాత్) ఎ. శరవణన్ (తమిళనాడు) ఎన్నికయ్యారు. 2018లో తిరుపతి జూనియర్ జెసిఐ శాఖ అధ్యక్షునిగా ఎన్నికయిన ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. గతంలో రాష్ట్ర అధ్యక్షుడుగా, జాతీయ డైరెక్టర్, ఆసియా పసిఫిక్ డెవెలప్ మెంట్ కౌన్సిల్ అధికారి లాంటి పలు బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన్ని అభినందించారు.

కొత్తశానంబట్లలో 'జల్లికట్టు'



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో
చంద్రగిరి మండలం కొత్తశానంబట్లలో పశువుల పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. కోడెగిత్తలను నిలువరించేందుకు యువకులు పోటీ పడ్డారు. భారీగా తరలి వచ్చిన వీక్షకులకు గ్రామస్తులు భోజనం, తాగునీటి వసతులు కల్పించారు. పశువుల యజమానులు గ్రామ దేవతకు పూజలు చేసి కోడెగిత్తలకు, ఆవులకు, దూడల కొమ్ములకు రంగులు వేసి కొప్పులు తొడిగారు. రాజకీయ నాయకుల, సినీనటుల ఫొటోలతో కూడిన రంగు కాగితాలు అంటించిన చెక్క పలకలను, నగదును, విలువైన వస్తు సామాగ్రిని కొమ్ములకు కట్టారు. మధ్యాహ్నం 12 గంటలకు వీధిలో పశువులను గుంపులు గుంపులుగా వదిలారు. అల్లి అవతల నిలబడిన యువకులు జోరుగా వచ్చే కోడెగిత్తలను నిలువరించేందుకు పోటీపడ్డారు. కొమ్ములకు అంటించిన చెక్కపలకలను సొంతం చేసుకొనేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. జల్లికట్టు ను చూడడానికి పరిసర ప్రాంతాల నుంచి యువకులు భారీగా తరలి రావడంతో సందడి నెలకొంది.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.100 కోట్లు

ప్రజాశక్తి -తిరుమల
శ్రీవారి హుండీ ఆదాయం గత రెండేళ్లుగా పోటీపడుతోంది. సామాన్యుడి నుంచి సంపన్నుడు వరకూ తిరుమల వెంకన్న హుండీలో కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నాడు. దీంతో తిరుమలేశుని దర్శించుకునే భక్తుల సంఖ్యకు తగ్గట్టుగానే హుండీ ఆదాయం నమోదు అవుతోంది. గత రెండేళ్లుగా ప్రతినెలా హుండీలో సమర్పించే కానుకల ఆదాయం మొత్తం రూ.100 కోట్ల పై మాటగానే ఉంటుంది. 22 నెలలుగా రూ. 100 కోట్లు పైగానే ప్రతినెల హుండీ ఆదాయం టిటిడికి జమ అవుతోంది. ఇప్పటికే రూ 17 వేలకోట్ల కు పైగా వెంకన్న ఖాతాలో బ్యాంకుల్లో డిపాజిట్లు ఉండగా, ఏడుకొండలవాడికి అదే స్థాయిలో కానుకలు సమర్పిస్తున్న భక్తులు తిరుమల వెంకన్న హుండీ ఆదాయాన్ని అంతకంతకు పెంచుతున్నట్లు స్పష్టం అవుతోంది. రోజూ రూ. 3.50 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు వెంకన్న హుండీకి ఆదాయం చేరుకుంటోంది. ఇలా గత డిసెంబర్ నెల రూ.116.70 కోట్ల కానుకలు వెంకన్న హుండీకి చేరింది. డిసెంబర్ నెల 31 రోజుల్లో 9 రోజులు ప్రతిరోజు రూ. 4 కోట్ల కు పైగా ఆదాయం హుండీ కి వచ్చింది. డిసెంబర్ 3, 7, 17, 18, 21, 25, 26, 28, 31 తేదీల్లో రోజూ రూ. 4 కోట్లకు పైగానే ఆదాయం గుడికి చేరింది. ఇక డిసెంబర్ 11 న రూ. 5.28 కోట్లు, వైకుంఠ ఏకాదశి రోజు భక్తులు సమర్పించిన కానుకలు రూ. 5.05 కోట్లు గా డిసెంబర్ నెల 24 ఆదాయం టిటిడి హుండీ కి చేరింది. ఇలా క్షణం పాటు శ్రీవారి దర్శనం లభిస్తే చాలని భావించే భక్తులతో తిరుమల కొండ నిత్యం కిటకిట లాడుతున్నట్లే హుండీలో కానుకలు కూడా అదే రీతిలో సమర్పించే భక్తుల విరాళాల మొత్తాలు తిరుమల వెంకన్న ఆదాయాన్ని పెంచుతున్నాయి.

పెండింగ్ బిల్లులేవి..?

25లక్షలకు 'ఆరోగ్యశ్రీ' పరిమితి సరే..

ఉమ్మడి జిల్లాలో రూ.140 కోట్లు పైమాటే..
వైద్యం అందించలేమంటున్న నెట్‌వర్క్ ఆస్పత్రులు
ఇచ్చినపుడే తీసుకోవాలంటూ 'ప్రభుత్వ' హుకుం


ప్రజాశక్తి - తిరుపతి
'చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ వైద్య రంగం స్వరూపాన్నే మార్చేశాం.. దేశంలో ఎక్కడా లేని విదంగా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స వ్యయం పరిమితిని ఏకంగా రూ.5 లక్షల నుంచి 25 లక్షలకు పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాం.' అంటూ ఇటీవలే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటనలు చేశారు.. సిఎం స్థాయి నుంచి కిందిస్థాయి ప్రజాప్రతినిధుల వరకూ ఆరోగ్యశ్రీ పరిమితి పెంచడాన్ని సభల్లో వల్లెవేశారు. అయితే క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తుండటం గమనార్హం. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నెట్వర్క్ ఆసుపత్రులకు ఇవ్వాల్సిన రూ 140 కోట్లను నెలల తరబడి ఇవ్వక పోవడంతో బాధితులకు వైద్య సేవలు అందించడానికి విముఖత వ్యక్తం చేస్తుండటం శోచనీయం.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 38 నెట్వర్క్ ఆరోగ్యశ్రీ ఆసుపత్రులు ఉన్నాయి. వీటిలో ఆరోగ్యశ్రీ తో పాటు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్‌ల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా పెండింగ్ బకాయిలు 140 కోట్లకు పైగా పేరుకు పోయినట్లు తెలుస్తోంది.

కేంద్ర నిధులే దిక్కు..!

ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ సక్రమంగా నిధులు విడుదల చేసిన దాఖలాలు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం అమలు చేసే ఆయుష్మాన్ భారత్ నిధులే ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌కు పెద్ద అండగా నిలుస్తున్నాయని తెలుస్తోంది. నెట్‌వర్క్ ఆస్పత్రుల బకాయిలకు ఆయుష్మాన్ భారత్ నిధులనే వాడుతున్నారని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇటీవల కాలంలో ఆరోగ్యశ్రీకి రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడము లేదని సమాచారం. ఆరోగ్యశ్రీ ట్రస్టుకు, ఆయుష్మాన్ భారత్‌కు మధ్య నిధుల విషయంలో కొంత గందరగోళం ఏర్పడినట్లు తెలుస్తోంది. ట్రస్ట్‌లోని ఆర్థిక విభాగం ఆయుష్మాన్ భారత్‌కు ఇవ్వాల్సిన సమాచారాన్ని ఇవ్వకుండానే నిధులు విడుదల చేయాలని కోరింది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన నేషనల్ హెల్త్ ఏజెన్సీ (ఎన్‌హెచ్‌ఏ) ముందు తాము అడిగిన సమాచారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా చెప్పినా ప్రయోజనం లేదన్న విమర్శలున్నాయి..

ఈహెచ్‌ఎస్' డబ్ల్యుజే హెచేస్ పరిస్థితి మరీ దారుణం



రాష్ట్రంలో ఉద్యోగుల ఆరోగ్య భద్రత పథకం (ఈహెచ్‌ఎస్) , వర్కింగ్ జర్నిస్టుల హెల్త్ స్కీమ్ ల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ పరిధిలో ఉన్న ఆస్పత్రులు ఈహెచ్‌ఎస్ అంటేనే వణికిపోతున్నాయి. వీటికి సంబంధించి ప్రతినెలా రూ.70 నుంచి రూ.80 లక్షల విలువైన బిల్లులు వస్తాయి. ఆ మాత్రం బిల్లులను కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందా ? అంటూ తిరుపతి రెడ్డిరెడ్డి కాలనీకి చెందిన ఓ ప్రముఖ వైద్యుడు ప్రశ్నిస్తుండటం గమనార్హం. ఇలాగైతే తాము సిబ్బందికి జీతాలూ ఇవ్వలేని పరిస్థితుల్లో వున్నామని, అధికారులేమో ప్రభుత్వం ఇచ్చేదాక నోరుమెదపకండి అంటూ హుకుం జారీ చేయడం దారుణమని వాపోతుండటం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగులు, జర్నలిస్టులు తమ జేబుల్లో నుంచి డబ్బులు ఖర్చు పెట్టుకుని ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాజాగా తిరుపతికి చెందిన ఓ జర్నలిస్టు పంటి చికిత్స కోసం ఓ ప్రముఖ నెట్వర్క్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయమంటే ' మాకు మీ జర్నలిస్ట్ స్కీమ్ బిల్లు పడటం లేదు...అందుకే మీకు చికిత్స చేయలేం' అంటూ తిప్పి పంపడం శోచనీయం.

దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న యనమల ప్రసాద్‌పాల్

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పీవీ కండ్రిగ సర్పంచి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు, వైసిపి నియోజకవర్గ మీడియా కో ఆర్డినేటరు యనమల ప్రసాద్ పాల్ తహనగర్ గ్రామ వడ్డెర సోదరుల మధ్య నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు యనమల ప్రసాద్‌పాల్ ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆలకుంట రాజయ్య, యనమల గోపి, బండి మునస్వామి, మునిశేఖర్, సత్యయ్య, ముత్యా లయ్య, మహిళలు పాల్గొన్నారు.


పిచ్చాటూరులో దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రోస్‌రెడ్డి

పిచ్చాటూరు: పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఎస్టీ కాలనీ వాసులకు సర్పంచ్ రోస్ రెడ్డి, నింద్ర సర్పంచ్ బాబురెడ్డి ఆధ్వర్యంలో కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ దుస్తులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో దేవుడిచ్చిన కానుకల్లో కొంతమందికి దుస్తులు ఉచితంగా అందించడం చాలా సంతోషంగా కలిగిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ అనిల్ కుమార్, మురుగేషన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.


నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న వైసిపినాయకులు

నేదురుమల్లికి ఘన సన్మానం

ప్రజాశక్తి- వెంకటగిరి: వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఛైర్మన్, వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ని వెంకటగిరి నియోజకవర్గంలోని మండల నాయకులు, కార్యకర్తలు, నేదురుమల్లి అభిమానులు, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు నూతన సంవత్సర సందర్భంగా ఘనంగా సత్కరించారు. వారి చేతుల మీద కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి నియోజకవర్గంలోని వెంకటగిరి మున్సిపల్ కౌన్సిలర్లకు నాయకులకు, కార్యకర్తలుకు ,నేదురుమల్లి అభిమానులుకు , వైసిపి అభిమానులకు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వెంకటగిరి నియోజకవర్గం లోని ప్రజలందరికీ 2024 లో ఇంటింటా ఆనందాల కలగాలని ప్రజలందరికీ దైవ అనుగ్రహం సంపూర్ణంగా లభించాలని కోరుకుంటున్నానని తెలిపారు.


బహుమతి అందుకుంటున్న విద్యార్థిని మనీషా

వ్యాస రచన పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-పాకాల: అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు జిల్లా స్థాయి బహుమతులు గెలుచుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ బేబీశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని తిరుపతి జిల్లా స్థాయిలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, కామన్ మెన్ ప్రొటెక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించారని, ఈ జిల్లా స్థాయి పోటీలలో పాకాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం బైపిసి విద్యార్థిని మనీషా చంద్రగిరి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిందన్నారు. మధులత విద్యార్థిని జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి కైవసం చేస్తున్నారన్నారు. ఎస్వి యూనివర్సిటీ ఆడిటోరియంలో సీఎంపిఎఫ్ నిర్వాహకులు ఘనంగా నిర్వహించి విజేతలకు జ్ఞాపిక, సర్టిఫికెట్లు అందించారు. విజేతలను పాకాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బేబీశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.



నేటి నుండి పశువులకు టీకాలు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జనవరి 2వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహిస్తామని మండలంలోని పశుసంవర్ధక శాఖ సిబ్బంది రెండు గ్రూపులుగా షెడ్యూల్ ప్రకారం డాక్టర్ పి ధనంజయులు, డాక్టర్ ఎన్ మంజుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. వ్యాధి బారిన పడిన పశువులలో తీవ్రమైన జ్వరం , నోటి నుండి చొంగ కారటం, చూడి పశువులు ఈశుకుపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం, పాలు తాగే దూడలలో వ్యాధి నిరోధక శక్తి తగ్గి మరణాలు సంభవించి పాడి రైతులు ఆర్థికంగా ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉందని, ఎద్దులలో పని సామర్థ్యం కూడా తగ్గవచ్చని పశువైద్యాధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు ఆర్థిక నష్టం జరగకుండా నివారించేందుకు ఉచిత టీకాలు ఇవ్వనున్నారు. రైతు సోదరులు టీకా వేస్తే (పాలు తగ్గుతాయని) అపోహ వీడి దూడలకు , అన్ని వయస్సు చూలు పాలిచ్చే పశువులకు టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ పిచ్చాటూరు వైద్యాధికారులు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత ఎక్కడ?

ఎంపిడివో కార్యాలయం అపరిశుభ్రతపై జడ్‌పి సీఈవో ఆగ్రహం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : 'ఎంపిడివో కార్యాలయ పరిసరాల పరిశుభ్రత ఎక్కడ?' అని చిత్తూరు జడ్‌పి సీఈవో పి ప్రభాకరరెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా లోని వడమాలపేట ఎంపిడిఓ కార్యాలయాన్ని చిత్తూరు జడ్పీ సీఈఓ పి ప్రభాకర రెడ్డి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వడమాల పేట ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ముందు భాగం అపరిశుభ్రంగా ఉండడాన్ని, కూలిపోయిన చెట్లను తొలగించకుండా వదలి వేయడాన్ని సీఈఓ గమనించారు. వెంటనే ఫోన్ ద్వారా ఎంపిడిఓతో మాట్లాడి, అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే కార్యాలయపు ఆవరణలో వున్న చెత్త చెదారం, కూలి పోయిన చెట్లను తొలగించి, పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరించారు. ఇకపై పరిసరాలు అపరిశుభ్రంగా చర్యలు తీసుకుంటామని ఎంపిడివోను హెచ్చరించారు.


వడమాలపేట మండల కార్యాలయ పరిసరాలను పరిశీలిస్తున్న జడ్‌పి సీఈవో పి ప్రభాకర్‌రెడ్డి

సబ్ కెనాల్‌లో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పిచ్చా టూరు: పిచ్చాటూరు మండల కేంద్రంలోని ఆరణియర్ ప్రాజెక్టు నుండి పంట పొలాలకు వెళ్లే ఎడమ కాలువ (సబ్ కెనాల్) లో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మృతుడిని నాగలాపురం మండలానికి చెందిన మణిగా పోలీసులు గుర్తిం చారు. మృతికి గల కారణా లపై విచారణ చేపడు తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సత్యవేడు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


మణి మృతి చెందిన అరుణానది సబ్ కెనాల్

పేదలందరికీ కంటి చికిత్సలు : మంత్రి

ప్రజాశక్తి-నగరి: పేదలందరికీ కంటి వైద్యం అందించడానికి ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు 8 రోజుల పాటు కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మంత్రి ఆర్కేరోజా తెలిపారు. ఆదివారం నేత్రశిబిరంపై ఆమె మాట్లాడుతూ శంకరనేత్రాలయ, రోజాచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరంలో అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో ఆపరేషన్, చికిత్స చేయడం జరుగుతుందన్నారు. కంటిపొర ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేసి, అద్దాలు, మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపరేషన్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని తన నివాసం వద్ద నిర్వహించే



క్యాంప్‌కు విచ్చేస్తే అత్యాధునిక బస్సులోనే ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన అన్ని సదుపాయాలు ఉంటాయ న్నారు. ఆపరే షన్ చేసి కంటివెలుగును ఇస్తామ న్నారు. కంటి చికిత్సకు విచ్చేసే వారు నగరి మున్సిపాలిటీకి చెందిన వారైతే 9030571715 నెంబరుకు, నగరి మం డలం వారు 9398520622 కు, పుత్తూరు మున్సిపాలిటీ 94935657 47 కు, పుత్తూరు రూరల్ మండలం 9866 881427కు, విజయ పురం మండలం 630589 6004కు, నింద్ర మండలం 98661422 58కు, వడమాలపేట మండ లం 99488 71188కు, సంప్రదించా లని మంత్రి క్యాంప్ కార్యాలయ సిబ్బంది సూచించారు.


ఆరోగ్య సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వైద్యాధికారి

వంద శాతం లక్ష్యాలు సాధించాలి: డాక్టర్ చైతన్య

ప్రజాశక్తి -దొరవారిసత్రం: 'ప్రతి మనిషిలో మార్పు రావాలని, విధి నిర్వహణలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వం మనకు అప్పగించిన పనిలో వంద శాతం లక్ష్యాలు సాధించాలి..' అని వైద్యా ధికారి వి చైతన్య సూచించారు. సోమవారం నూతన సంవత్సర వేడుకను పురస్కరించుకొని ఆరో గ్య సిబ్బంది దొరవారిసత్రం పిహెచ్‌సిలో నూతన సంవత్సర వేడుకను నిర్వహించారు. వైద్యాధికారి సూపరువైజర్లు శాలువా, పూలమాలతో సత్కరించారు. ఆరోగ్య సిబ్బంది పలు రకాల పండ్లను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గడచిన సంవత్స రంలో జరిగిన విషయాలను పూర్తిగా మరచి పోయి, నూతన ఆలోచనతో, సరికొత్త పని తీరు విధానంలో ముందుకు వెళ్లి ఆరోగ్య సేవలు అందించి ప్రజల మన్ననలతో పాటు, అన్ని కార్యక్రమాలలో వంద శాతం లక్ష్యాలు సాధించేందుకు పనిచేయాలన్నారు. అందరి జీవితాల్లో నూతన సంవత్సరం అద్భుతాలతో పాటు ఆనందంగా సాగిపోవా లని ఆకాంక్షించారు. కేక్ కోసి నూతన సంవత్స ర వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో సూపరువైజర్స్, ఎంఎల్ హెచ్‌పి, ఏఎన్ఎం, స్టాఫ్‌నర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

పజాశక్తి-నగరి: మండలంలోని కేజీ కుప్పం గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జడ్పీటీసీ సభ్యులు గాంధీ ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అనుసరించాల్సిన మార్గమన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, విద్యా, ఉద్యోగం, రాజకీయాల్లో పేదలకు ప్రాతినిధ్యం కోసం ఆయన చేసిన సేవలు రాజ్యాంగం ద్వారా పేదలకు కల్పించిన హక్కుల గురించి వివరించారు. కార్యక్రమంలో సంఘ జాతీయ ఉపాధ్యక్షులు ఎంకే ప్రకాష్, జాతీయ కార్యదర్శి గోవిందస్వామి, మండల కార్యదర్శి బాలవర్ధి రాజు, సర్పంచ్ మోహన్, మధు సుబ్రహ్మణ్యం, నాగరాజు, రమేష్, వెంకటేశులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

గుండెపోటుతో అయ్యప్ప భక్తుడు మృతి

ప్రజాశక్తి- ఏర్పేడు: ఏర్పేడు మండలం ఇసుక తాగేలి గ్రామానికి చెందిన తిరుమన్యం నాధముని రెడ్డి (53) గుండెపోటుకు గురై పంబ నది వద్ద సోమవారం ఉదయం మృతి చెందాడు. ఇసుక తాగేలి నుంచి పదిమంది ట్రైన్లో శబరిమలకు అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లారు. నది వద్ద స్నానం చేసేందుకు బస్సు దిగిన నాధముని రెడ్డిగుండెపోటుతో కుప్పకూలాడు. అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే ముందు ఆయన మృతి చెందడంతో ఆయన మృతదేహానికి స్నేహితులు పంబా నది వద్ద నుంచి ఏర్పేడు మండలం ఇసుక తాగేలికి తీసుకువస్తున్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం రోజు నాధముని రెడ్డి మృతి తో గ్రామంలో విషాద ఛాయలు అల ముకున్నాయి. ఇసుక తాగేలి వైసిపి నాయకులు కందాటి ప్రభాకర్ రెడ్డి, తదితరులు నాధ ముని రెడ్డి కుటుంబ సభ్యులను సుబ్రమణ్యం రెడ్డి పరామర్శించి సంతాపం తెలిపారు.


నాధముని రెడ్డి (ఫైల్‌ఫొటో)

అమృత భారత్ రైలుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : మాల్దాటౌన్ నుండి బెంగుళూరుకు బయలుదేరిన అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలు సోమవారం గూడూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ఈ రైలుకు రైల్వే అధికారులు, బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక రైల్వే స్టేషన్‌లలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు డిఆర్‌యుసిసి సభ్యులు మయూరి శ్యాం యాదవ్, స్టేషన్ మేనేజరు వెంకటేశ్వర రావు, చీఫ్ కమర్షియల్ బుకింగ్ అధికారి ఆరేటి వెంకటేశ్వర రావు, డాక్టర్ సుందర కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్టేషన్ మేనేజరు వెంకటేశ్వర రావు మాట్లా డుతూ వందే భారత్ రైలు లాగే అమృత్ భారత్ రైలును కేంద్ర ప్రభుత్వం ప్రారంభిం చిందన్నారు. ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన అంశాలలో ఇవి కూడా ఉన్నా యన్నారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు గూడూరులో స్థాపింగ్ ఉందని, ఏయే రోజుల్లో ప్రయాణి కులకు అందుబాటులో ఉంటుందో త్వరలో వివరిస్తామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలకృష్ణమ నాయుడు, ప్రకాష్ నాయుడు, చెంచురెడ్డి పాల్గొన్నారు.



అమృత భారత్ రైలుకు స్వాగతం పలుకుతున్న నాయకులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : 2024 నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయం మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అభిమానులు, టిడిపి నేతలు, కార్యకర్తలతో కిటకిటలాడింది. గూడూరు నియోజకవర్గం వ్యాప్తంగా వచ్చిన నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు మాజీ ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి గజమాలలు, శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం సాధించి సునీల్ మంత్రి కావాలని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు , అభిమానులు, మహిళలు పలువురు ఆకాంక్షించారు. నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మహిళలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, అష్టైశ్వర్యాలతో కుటుంబంతో కలిసి సంతోషంగా జీవించాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం భారీ కేకలు కట్ స్వీట్లు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించాలని కోరారు.

పుత్తూరు టౌన్: నూతన ఆంగ్ల సంవత్సరం కార్యక్రమాలకు భిన్నంగా తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు పుత్తూరు సబ్ డివిజన్లోని పోలీసులు ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. సోమవారం పుత్తూరు సబ్ డివిజన్లో ఉన్న వృద్ధాశ్రమాలు, అనాథ ఆశ్రమాలు సందర్శించి అక్కడ ఉన్నవారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారితో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు, పుత్తూరు అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ కే లక్ష్మీనారాయణ, ఎస్సైలు వెంకట మోహన్, గౌరీ శంకర్, సిబ్బందితో కలిసి పుత్తూరు లోని మదర్ ఇండియా వృద్ధాశ్రమానికి వెళ్లి వారికి కేకులు పండ్లు పంపిణీ చేశారు.

వెంకటగిరి: నూతన సంవత్సరం సందర్భంగా వెంకటగిరి పట్టణంలోని టిడిపి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కురుగొండ్ల రామకృష్ణ నివాసం అభిమానులు, టిడిపి నేతలు కార్యకర్తలతో కిటకిటలాడింది. నియోజకవర్గంలోని వెంకటగిరి పట్టణం, రూరల్ డక్కిలి, బాలాయపల్లి, సైదాపురం, రాపూరు, కలువాయి మండలాలకు వచ్చిన నేతలు, కార్యకర్తలు కురుగొండ్ల రామకృష్ణకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి గజమాలలు, శాలువాలు , బొకేలతో ఘనంగా సత్కరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిఇ ఘన విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అధ్యక్షులు, రాష్ట్ర, పార్లమెంట్, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిలు, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ పంచాయితీ, అన్ని మండలాల అనుబంధ కమిటీలు, నియోజకవర్గ అనుబంధ కమిటీలు, గ్రామ అనుబంధ కమిటీ, మైనార్టీ, మహిళ, యువత, ఐటీడీపీ, బూత్ కన్వీనర్లు, ఏజెంట్లు, టిడిపి శ్రేయోభిలాషులు, అభిమానులు, కార్యకర్తలు, స్నేహితులు పాల్గొన్నారు.


కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

భాను ప్రకాష్‌కు పలువురి అభినందనలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకొని. నగరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గాలి భాను ప్రకాష్‌ను చిత్తూరు పార్ల మెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, పుత్తూ రు పట్టణ టిడిపి పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి ధనపాల్, ఆ పార్టీ నాయకులు కలసి సోమవారం. ఆయన గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ. ఆయనను శాలువా కప్పి పుష్ప గుచ్ఛాలతో ఘనం గా సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ అందరి ఆశీ ర్వాదం తో నగరి నియోజ కవర్గ ప్రజలు ఆయు రారో గ్యాలతో చల్లగా ఉండా లని మన సారా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ అధ్యక్షుడు కరుణ యాదవ్ తడుకు సర్పంచ్ బొబ్బిలి వెంకటేష్ యాదవ్, మోహన్ రాజు, సుబ్రహ్మణ్యం నాయుడు, మహేష్, గజపతి, నగరి నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆభరణం వితరణ

ప్రజాశక్తి-కార్వేటినగరం: శ్రీవేణుగోపాలస్వామి వారికి ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాసుకు చెందిన భక్తులు జయ లక్ష్మి, లోకనాధం దంపతులు సోమవారం నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని స్వామి వారికి రూ.30 వేలు విలువజేసే బంగారు ఆభరణాన్ని టీటీడీ ఏఈవొ పార్థ సారధి, ఆలయ అధికారి సురేష్‌కుమార్‌కు అందించారు. ఆలయ ఆవరణంలో భక్తులకు అన్నదానం చేపట్టారు.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి XII అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి శ్రీకాళహస్తి
I.A.No. 132 / 2023, CMA. No. 17 / 2023

టి. విజయ్ కుమార్ వగైరాలు
....పిటిషనర్స్/ రెస్పాండెంట్స్
మరియు
యన్.వి. వరప్రసాద్ వగైరా
.... రెస్పాండెంట్స్/అప్పిలెంట్స్

టు, R2. పి. శేషమ్మ, W/o గంగయ్య, డోర్‌నెం. 1-0, తొట్టంబేడు గ్రామం, పోస్టు మరియు మండలం, తిరుపతి జిల్లా.

నోటీసు

ఇందుమూలముగా I.A.No. 132 / 2023 లో రెండవ ప్రతివాది అయిన నీకు తెలియజేయడం ఏమనగా పై పిటిషన్ నందు నీవు నోటీసు తీసుకొనక కాలయాపన చేస్తున్నందు వలన కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా నీకు తెలియజేయడం ఏమనగా పై పిటిషన్‌లో నీ హాజరు మరియు అభ్యంతరములు కోరుతూ 04-01-2024 న వాయిదా వేయడమైనది. కావున నీవుగానీ నీ తరపున లాయరు గానీ 04-01-2024 ఉదయం 10.30 గం॥లకు పై తెలిపిన కోర్టు నందు హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కానిచో నీ వరోక్షమున పిటిషన్ తీర్మానించబడునని, తెలియజేయడమైనది.

ఇట్లు
సి. వెంకటస్వామి,
అడ్వకేట్,
పిటిషనర్స్/ రెస్పాండెంట్స్, న్యాయవాది.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి XII అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి శ్రీకాళహస్తి
I.A.No. 314 / 2023, CMA. No. 18 / 2023

టి. విజయ్ కుమార్ వగైరాలు
....పిటిషనర్స్/ రెస్పాండెంట్స్
మరియు
యన్.వి. వరప్రసాద్ వగైరా
.... రెస్పాండెంట్స్/అప్పిలెంట్స్

టు, R2. పి. శేషమ్మ, W/o గంగయ్య, డోర్‌నెం. 1-0, తొట్టంబేడు గ్రామం, పోస్టు మరియు మండలం, తిరుపతి జిల్లా.

నోటీసు

ఇందుమూలముగా I.A.No. 314 / 2023 లో రెండవ ప్రతివాది అయిన నీకు తెలియజేయడం ఏమనగా పై పిటిషన్ నందు నీవు నోటీసు తీసుకొనక కాలయాపన చేస్తున్నందు వలన కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా నీకు తెలియజేయడం ఏమనగా పై పిటిషన్‌లో నీ హాజరు మరియు అభ్యంతరములు కోరుతూ 04-01-2024 న వాయిదా వేయడమైనది. కావున నీవుగానీ నీ తరపున లాయరు గానీ 04-01-2024 ఉదయం 10.30 గం॥లకు పై తెలిపిన కోర్టు నందు హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కానిచో నీ వరోక్షమున పిటిషన్ తీర్మానించబడునని, తెలియజేయడమైనది.

ఇట్లు
సి. వెంకటస్వామి,
అడ్వకేట్,
పిటిషనర్స్/ రెస్పాండెంట్స్, న్యాయవాది.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- తెలుగు యువత మీడియా కో ఆర్డినేటర్ డిజి ధనపాల్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర తెలు గు యువత మీడియా కోఆర్డినేటర్ డిజి ధనపాల్ పేర్కొన్నారు. గేట్ పుత్తూరు. పదవ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి సుజాతతో పాటూ డిజీ ధనపాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 'భవిష్యత్తు_కు గ్యారెంటీ బాబు ష్యూరిటీ' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఇంటింటికీ వెళ్లి స్వీట్లు పంపిణీ చేసి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్య క్షులు గంజి మాధవయ్య, పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకసారి అడిగాడు కదా అని తామంతా గెలిపించి మోసపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. వస్తువుల ధరలు బాగా పెంచారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని వారు పేర్కొన్నారన్నారు. ఒకసారి తప్పు చేశామని, ఇక బాబు వెంటే వుంటామని ఆంధ్ర బాగుండాలని తామంతా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ బిసిఆర్ యుగంధర్, మాజీ కౌన్సిలర్ గోపి ఆచారి, టిడిపి రాష్ట్ర నాయకుడు అన్బుఅలగన్, బి శ్రీనివాసులు, ఉపేంద్ర, వేలురెడ్డి, సోము, టీవీఎస్ ప్రసాద్ నాయుడు, కరుణ యాదవ్, ఈశ్వర యాదవ్, జనసేన నగరి నియోజకవర్గ నాయకుడు మెరుపుల మహేష్, నాగార్జున, గణపతి పాల్గొన్నారు.

పుత్తూరు మున్సిపాలిటీ క్లస్టర్-3, 4వ వార్డు, బూత్ నంబరు 43 భవానీ నగర్ లో వార్డు కౌన్సిలర్ కేశవాచారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'భవిష్యత్ గ్యారెంటీ' రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్ పాల్గొన్నారు. వారు మాట్లా డుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారం చేపడితే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ లభిస్తుందని పేర్కొన్నారు. తమ పార్టీ అధికారంలో కొస్తే వస్తే సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలకు అసలైన సంక్షేమం లభిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో నగరి నియోజకవర్గం నుంచి గాలి భానుప్రకాష్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మం లో పుత్తూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్ బిఆర్ యుగంధర్, 4వ వార్డు కౌన్సిలర్ కేశవాచారి, మాజీ కౌన్సిలర్ విఎం గోపి, టిడిపి నాయకులు ఎల్లంటి ప్రసాద్, ఐటీసీ రఫీ, భాస్కర్ నాయుడు, ఈశ్వర్ యాదవ్ బూత్ ఇంఛార్జ్ శేఖర్ పాల్గొన్నారు.


పదో వార్డులో స్వీట్లు పంపిణీ చేస్తున్న డిజి ధనపాల్